
సెక్రటేరియల్ ఎబిలిటీస్ - 1989


సూచన:1 నుంచి 20 ప్రశ్నల్లో ప్రశ్న గుర్తు స్థానంలో వచ్చే సమాధానాలను ఎంపిక చేయండి.


1.  ?


1. 
2. 
3. 
4. 

2.  ?

1. 
2. 
3. 
4. 

3.  ?


1. 
2. 
3. 
4. 

4. 

1. 


2. 



3. 


4. 

5 

1. 
2. 
3. 
4. 

6. 

1. 
2. 
3. 
4. 

7. 

1. 
2. 
3. 
4. 

8. 

1. 2. M 3. Z 4

9. కింది వాటిలో కచ్చితమైన 'స్కోర్' ?

1) 7799 2) 7766 3) 7755 4) 7744

10. 45 సంఖ్య 150 లో ఎంత శాతం?

1) 33.5 2) 45 3) 30 4) వీటిలో ఏది కాదు

11. **(x, y, z) తో ఎన్ని సబ్ సెట్స్ చేయవచ్చు?**

1) 7 2) 9 3) 8 4) 3

12. **కింద ఇచ్చిన లెక్క సరైన జవాబును కనుగొనండి?**

1) అసలు ధర – ₹ 200/– తొలి డిస్కౌంట్ – 30%
తదుపరి డిస్కౌంట్ – 20% నికరంగా లభించే ధర?

1) 100 2) 112 3) 150 4) 140

13. **కింది వాటిలో భిన్నమైంది ?**

1) చేయి 2) కాలు 3) ముక్కు 4) గుండె

14. **కింది వాటిలో భిన్నమైంది?**

1) నీరు 2) ఆయిల్ 3) బొగ్గు 4) వంటగ్యాస్

15. **కింది అక్షరాల తర్వాత వచ్చేది?**

h g f e d c d

1) i 2) a 3) j 4) c

16. **a c e g i k m ?**

1) i 2) P 3) O 4) n

17. **కింది వాటిలో స్పెల్లింగ్ రీత్యా సరైనది?**

1) BUZINESS 2) BUSINESS 3) BUSENESS 4) BESENESS

18. $\mathbf{10\frac{3}{4}+21\frac{1}{4}+38\frac{1}{2}+17\frac{3}{4}=?}$

1) $78\frac{1}{4}$ 2) $86\frac{3}{4}$ 3) $88\frac{1}{4}$ 4) $78\frac{1}{4}$

19. $0.000526 \times 27 = ?$

1) 14202 2) 14.202 3) 1.4202 4) 0.014202

20. $? \div 5 = 12$

1) 7 2) 10 3) 6 4) 8

సూచన: 21–23 ప్రశ్నల్లో ఇచ్చిన వ్యాఖ్యానానికి సరైన సమాధానం ఎంపిక చేయండి.

21. మద్యపానం వాంఛనీయం కాదు. ఎందుకంటే?

1) వైన్ అత్యంత ఖరీదైనది

2) తాగితే వ్యక్తి అగ్రహోదగ్రుడవుతాడు

3) మద్యపానం సేవించిన వ్యక్తి నియంత్రణ తప్పి పలు సామాజిక సమస్యలకు కారణమవుతాడు.

4) సమాజం తాగిన వ్యక్తిని ద్వేషిస్తుంది.

22. మోహన్ మహేష్ కంటే వేగంగా పరుగెడతాడు. మహేష్ మురళీ కంటే వేగంగా పరుగెత్తుతాడు. కాబట్టి?

1) మోహన్ మురళి కంటే వేగంగా పరుగెత్తుతాడు.

2) మురళీ మోహన్‌క కంటే వేగంగా పరుగెత్తుతాడు.

3) మహేష్ అందరికంటే వేగంగా పరుగెత్తుతాడు.

4) ఇవేవీ నిజం కాదు.

23. ఓ చెట్టుపై 30 పక్షులున్నాయి. వేటగాడు వాటిలో రెంటిని తుపాకీతో పేల్చితే ఇంకా చెట్టుపై ఎన్ని పక్షులుంటాయి?

1) 28 ఉంటాయి 2) ఏమీ ఉండవు 3) 30 ఉంటాయి 4) వీటిలో ఏదీ కాదు

24. 20 మంది 60 రోజుల్లో 40 గుంటలు తవ్వితే, 10 మంది 20 గుంటలను ఎన్ని రోజుల్లో తవ్వుతారు?

1) 30 రోజులు 2) 60 రోజులు 3) 75 రోజులు 4) 90 రోజులు

25. ఆకాశం నీలంగా ఉండడానికి కారణం?

1) కాంతి పుంజాల ఛేదనం, ధూళీ కణాల వ్యాప్తి

2) సముద్రపు నీటి రంగు వల్ల

3) గాలిలోని వివిధ వాయువుల సమ్మిశ్రమం

4) వీటిలో ఏది కాదు

26. కింది వరుసలో తప్పు నెంబరు?

1) 4 2) 10 3) 16 4) 18

27. ఓ కుటుంబంలో మోహన్, అతని భార్య, నలుగురు కొడుకులున్నారు. వారిలో ఒకరు బ్రహ్మచారి. మరొకరికి పిల్లలు లేరు. మిగతా ఇద్దరికి ఇద్దరు చొప్పున పిల్లలున్నారు. మొత్తం కుటుంబ సభ్యుల సంఖ్య?

1) 13 2) 12 3) 6 4) 10

28. దక్షిణానికి నైరుతి అలాగే పశ్చిమానికి?

1) ఈశాన్యం 2) వాయువ్యం 3) ఆగ్నేయం 4) నైరుతి

29. రమేష్ కృష్ణ కంటే చిన్నవాడు. రఘు రమేష్ కంటే చిన్నవాడు కాబట్టి?

1) కృష్ణ, రఘు కంటే పెద్దవాడు
2) రఘు, కృష్ణ కంటే పెద్దవాడు
3) కృష్ణ,రఘు సమవయస్కులు
4) వీటిలో ఏది కరెక్ట్ కాదు

30. 7 దుస్తులు ఆరడానికి $2\frac{1}{2}$ గంటలు పడుతోంది. అదే 14 దుస్తులు ఆరడానికి ఎంతసేపు పడుతుంది?

1) 5 గంటలు 2) $2\frac{1}{2}$ గంటలు 3) 6 గంటలు 4) $7\frac{1}{2}$ గంటలు

31. **A) C కంటే B పెద్దది. C కంటే X చిన్నది.**

B) C ఎప్పుడూ B కంటే పెద్దది కాదు.

ఈ రెండు స్టేట్‌మెంట్లు వాస్తవమైతే కింది వాటిలో ఏది కరెక్ట్.

1) X ఎప్పుడూ B కంటే పెద్దది కాదు.
2) X ఎప్పుడూ B కంటే చిన్నది కాదు.
3) X ఎప్పుడూ C కంటే చిన్నది కాదు.
4) వీటిలో ఏది నిజం కాదు.

32. కింది వాటిలో భిన్నమైంది.

1) పిల్లి 2) కుక్క 3) నక్క 4) ఆవు

సూచన: ప్రశ్న 33–36 వరకు రెండు స్టేట్‌మెంట్లు వాటి సారాంశం ఉన్నాయి. సారాంశం ఆధారంగా దిగువ ఇచ్చిన 4 ప్రత్యామ్నాయాల్లో సరైనది తెల్పండి.

33. **A) సంపద కంటే విద్య ఉత్తమమైంది.**

B) సంపద పేదరికాన్ని తొలగిస్తుంది.

సారాంశం: విద్య పేదరికాన్ని తొలగిస్తుంది.

1) స్టేట్‌మెంట్ A సారాంశాన్ని సమర్థిస్తోంది.
2) స్టేట్‌మెంట్ B సారాంశాన్ని సమర్థిస్తోంది.
3) స్టేట్‌మెంట్ A, B లు సారాంశాన్ని సమర్థిస్తున్నాయి.
4) A,B రెండూ సారాంశాన్ని సమర్థించడం లేదు.

34. **A) అన్ని రకాల బొగ్గు ఇంధనంగా ఉపయోగపడుతుంది.**

B) కలప ఇంధనంగా ఉపయోగపడుతుంది.

సారాంశం: కలప ఇంధనం

1) స్టేట్‌మెంట్ A సారాంశాన్ని సమర్థిస్తోంది.
2) స్టేట్‌మెంట్ B సారాంశాన్ని సమర్థిస్తోంది.
3) స్టేట్‌మెంట్ A, B లు సారాంశాన్ని సమర్థిస్తున్నాయి.
4) A,B రెండూ సారాంశాన్ని సమర్థించడం లేదు.

35. **A) ఆరోగ్యానికి నిత్య వ్యాయామం చేస్తారు.**

B) వెంకట్ ఆరోగ్యవంతుడు.

సారాంశం: వెంకట్ నిత్యం వ్యాయామం చేస్తాడు.

1) స్టేట్‌మెంట్ A సారాంశాన్ని సమర్థిస్తోంది.
2) స్టేట్‌మెంట్ B సారాంశాన్ని సమర్థిస్తోంది.
3) స్టేట్‌మెంట్ A, B లు సారాంశాన్ని సమర్థిస్తున్నాయి.
4) A,B రెండూ సారాంశాన్ని సమర్థించడం లేదు.

36. **A) వేసవికాలంలో ఉక్కపోత ఉంటుంది.**

B) ఇది వేసవికాలం.

సారాంశం: ఇప్పుడు ఉక్కపోస్తుంది.

1) స్టేట్‌మెంట్ A సారాంశాన్ని సమర్థిస్తోంది.

2) స్టేట్‌మెంట్ B సారాంశాన్ని సమర్థిస్తోంది.

3) స్టేట్‌మెంట్ A, B లు సారాంశాన్ని సమర్థిస్తున్నాయి.

4) A,B రెండూ సారాంశాన్ని సమర్థించడం లేదు.

సూచన: ప్రశ్న 37–40 వరకు కొన్ని స్టేట్‌మెంట్లు ఉన్నాయి. వాటి ద్వారా కింద ఇచ్చిన ప్రత్యామ్నాయాల్లో సరైనదేదో గుర్తించండి.

37. **సుధీర్ గ్రామం నుంచి వచ్చాడు కాబట్టి ఈత బాగా కొడతాడు.**

1) కొందరు గ్రామస్తులు, ప్రాంతం వారు మంచి ఈతగాళ్లు

2) సాధారణంగా గ్రామీణ ప్రాంతం వారు మంచి ఈతగాళ్లు

3) కొంతమంది ఈతగాళ్లందరూ గ్రామస్తులే

4) మంచి ఈతగాళ్లందరూ గ్రామస్తులే

38. **A B కంటే పొడుగరి. B కంటే C పొట్టి. కాబట్టి C ?**

1) A C కంటే పొడుగరి

2) A C కంటే పొట్టి

3) A C సమానం

4) A, C లకు సంబంధించిన సమాచారం ఇవ్వలేదు

39. **హృద్రోగులకు కొవ్వు లేని ఆహార పదార్థాలు అవసరం. చేపలో కొవ్వు పదార్థం స్వల్పమని ప్రతీతి. హృద్రోగులు చేపలు తినాలి. ఎందుకంటే?**

1) తేలికగా జీర్ణమవుతుంది

2) ఎక్కడపడితే అక్కడ లభ్యమవుతుంది

3) పెద్దగా ఖర్చు ఉండదు

4) కొవ్వు శాతం తక్కువ

40. థర్మల్ విద్యుత్ హైడ్రల్ విద్యుత్ కంటే ఖరీదు. అయితే హైడల్ విద్యుత్ నమ్మదగింది. భారతదేశంలో బొగ్గు నిక్షేపాలు అపారం. కాని వర్షాభావం ఎక్కువ. అందువల్లే భారతదేశం దేనిపైన ఆధారపడాలి?

1) థర్మల్ విద్యుత్‌పై
2) హైడ్రల్ విద్యుత్‌పై
3) గాలి ద్వారా లోపించే విద్యుత్‌పై
4) వీటిలో ఏదీ కాదు

సూచన: కింద ఇచ్చిన గద్యభాగాన్ని చదివి 41 నుంచి 50 ప్రశ్నలకు జవాబులు గుర్తించండి.

సృష్టికర్త చాలా రోజుల వరకు తాను సృష్టించిన జగత్తును పట్టించుకోలేదు. అసలు సృష్టించిన విషయాన్ని విస్మరించాడు. ఓ రోజు కాకతాళీయంగా కిందకు చూసి నిర్ఘాంతపోయాడు. భూతలం మొత్తం మానవాళితో కిక్కిరిసిపోయి ఉంది. కొత్తగా జన్మించే వారి కోసం స్వల్ప స్థలం మాత్రమే మిగిలి ఉంది.

సృష్టికర్త ఆందోళన పడి లిప్తపాటు ఆలోచించాడు. వెంటనే కార్యరంగంలోకి దిగాడు. యమధర్మ రాజుకు కబురు పెట్టాడు. అప్పటి వరకూ యమధర్మరాజు అంటే ఎవరికీ తెలియదు. యముడు రాగానే ఇలా అన్నాడు. ''నిన్ను నేను మృత్యుదేవతగా నియమిస్తున్నాను. చంపడం నీ వృత్తి, వయస్సుతో నిమిత్తం లేకుండా నీకు ఇష్టం వచ్చిన వారిని చంపుతూ వెళ్లు. భూమి మీద జననం సంభవించడానికి చోటు ఉండేట్లు చూడటం నీ విధి.

''నాకు సముచిత గౌరవం లభించింది దేవా!'' అని యముడు ఆనందంతో అన్నాడు. ''అయితే ఏ కారణం చేత నేను మనుష్యుల్ని చంపాలి? అని యముడు సృష్టికర్తను ప్రశ్నించాడు.సృష్టికర్త చిరునవ్వు నవ్వి, విను! నేను ఈ సృష్టికి కర్తను. నువ్వు విధ్వంశకుడివి. మనం చేసే పనులకు కారణాలు అవసరం లేదు. నీ బాధ్యతలు ఎలా నెరవేర్చాలో నన్ను అడుగకు. నీ అంతట నువ్వే నిర్ణయించుకో.

యముడు సృష్టికర్తకు నమస్కరించి కార్యోన్ముఖుడయ్యాడు. అయితే తన బాధ్యతలను ఎలా నిర్వర్తించాలో తెలియక యముడు మథనపడసాగాడు.

41. సృష్టికర్త నిర్ఘాంతపోయిందెందుకు?

1) ప్రపంచం వ్యాధులతో సతమతమౌతోంది.
2) ప్రపంచం పేదరికంతో కునారిల్లుతోంది.
3) మానవాళి తమను సృష్టించినవాణ్ణి విస్మరించారు.
4) భూతలం కిక్కిరిసిపోయి ఉంది.

42. సృష్టికర్త చాలాకాలం ప్రపంచాన్ని పట్టించుకోలేదు. కారణం?

1) తాను సృష్టించిన జగత్తును సృష్టికర్త విస్మరించాడు.
2) భూగోళాన్ని సందర్శించే సమయం లేక
3) మానవాళి విషయంలో అసంతృప్తి వల్ల
4) వీటిలో ఏదీ నిజం కాదు

43. సృష్టికర్త యముడికి కబురు చేశాడెందుకు?.

1) భూతలంపై కొత్త వారికి చోటు సృష్టిస్తాడని

2) భూమిపై జననాల రేటు తగిస్తాడని

3) యముడు నిర్ధయుడు, అమానుష స్వభావం గలవాడు కాబట్టి

4) వీటిలో ఏదీ కాదు

44. సృష్టికర్త మృత్యు దేవతను ఎందుకు సృష్టించాడు?

1) విచక్షణ లేకుండా మానవుల్ని చంపేందుకు

2) బతకడానికి హక్కులేని వాళ్లను గుర్తించేందుకు

3) మరణాలను ఆపేందుకు

4) వీటిలో ఏదీ కాదు

45. యముడి బాధ్యత ఏమిటి?

1) భూమి మొత్తాన్ని ఖాళీ చేయడం

2) భూమిని జీవించడానికి అనువైందిగా మార్చేందుకు

3) భూమి మనుషులతో కిక్కిరిసి పోకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం

4) భూమిపై ఎక్కడ ఖాళీ ఉందో చూసి సృష్టికర్తకు తెలిపేందుకు

46. యముడిని మృత్యుదేవతగా ఎందుకు భావిస్తున్నాము?

1) మనుషుల్ని చంపే వృత్తిని అంగీకరించినందుకు

2) మనుషుల్ని చంపడం మొదలుపెట్టాడు కాబట్టి

3) తన బాధ్యతలను తెలుసుకున్నాడు కాబట్టి 4) ఇవేవీ కావు

47. యముడు?

1) విధ్వంసకుడు 2) సృష్టికర్త 3) పరిరక్షకుడు 4) ఇవేవీ కావు

48. యముడికి సృష్టికర్త ఇచ్చిన సలహా?

1) మనుషుల ప్రాణాలు విచక్షణ లేకుండా హరించమని

2) అతని విచక్షణ ఉపయోగించి మనుషుల్ని చంపమని

3) అడ్డు వచ్చి వారందరినీ నిర్ధాక్షిణ్యంగా చంపమని

4) వృద్ధాప్యంలోకి అడుగిడిన వారందరినీ చంపమని

49. 'తీవ్రంగా'కు వ్యతిరేక పదం?

1) ప్రఖ్యాతంగా 2) ఉద్వేగంగా 3) నిర్లక్ష్యంగా 4) తేలికగా

50. కాకతాళీయంగా అనే పదానికి అర్థం?

1) అనుకోకుండా 2) వీలవ్వడం 3) కావాలని 4) ఇవేవీ కావు

సూచన: కింద ఇచ్చిన గద్యభాగాన్ని చదివి 51 నుంచి 60 ప్రశ్నలకు జవాబులు గుర్తించండి.

వెనీస్ నగరం సిరిసంపదలతో తులతూగుతుంది, శక్తివంతమైంది. సమీపంలోనూ సుదూరంగానూ ఉండే పెక్కు దేశాలతో వెన్నిస్ నగరం సంబంధాలు నెరపుతుండటం వల్ల ధనసమృద్ధమైంది. వెన్నిస్ నగరంలో కొంతమంది నగర ప్రముఖులు, శ్రీమంతులు. వీరిలో ఆంటోనియో వర్తకుడు నిజాయితీపరుడు,దయార్ద్ర హృదయుడు.

ఆంటోనియోకు బెసానియో అనే స్నేహితుడున్నాడు. బెసానియో యువకుడు. మంచి కుటుంబంలో జన్మించాడు. అయితే ఎల్లప్పుడూ డబ్బు అవసరంతో ఉండేవాడు. అతడు విలాసవంతంగా జీవితం గడుపుతుండటం ఇందుకు కారణం. బెసానియోను అభిమానించే ఆంటోనియో అప్పుడప్పుడు అతడికి కావల్సిన ధనం ఇస్తుండేవాడు.

ఇదిలా వుండగా, బెసానియో ఒక అందమైన ధనవంతురాలైన యువతితో ప్రేమలో పడ్డాడు. ఆ సౌందర్యవతి పేరు పోర్సియా. వెనీస్ నగరంకు వెలుపల ఉన్న బెల్‌మంట్‌లో ఉండేది. పోర్సియా బెసానియో పట్ల కొంత ఆసక్తి చూపింది. ఇదే అదనుగా బెసానియో ఆమెను గెలవాలనుకున్నాడు. ఆమెను ప్రసన్నురాలిని చేసుకునేందుకు ఆమె ఉండే ప్రాంతాన్ని ఖరీదైన దుస్తులు, సపరివారంగా

సందర్శించాలనుకున్నాడు. అయితే చేతిలో చిల్లిగవ్వ లేని బెసానియో తన స్నేహితుడు ఆంటోనియోను మూడువేల దుకాట్స్ అప్పుగా ఇవ్వవలసిందిగా కోరాడు.

51. నిజాయితీ (Honesty) అంటే?

1) ముక్కుసూటితనం 2) దయార్ద్రత
3) సమంజసమైన 4) నిస్వార్థమైన

52. దయార్ద్ర హృదయం అంటే?

1) సమర్థుడు 2) నిజాయితీపరుడు
3) జాలి గలవాడు 4) కర్కోటకుడు

53. వెనీస్ నగరం సిరిసంపదలతో విలసిల్లడానికి కారణం?

1) వ్యవసాయం 2) వర్తకం

3) పౌరుల నిజాయితీ 4) పరిశ్రమలు

54. ఆంటోనియో ?

1) వెనీస్ నగరంలో ధనవంతుడైన వ్యాపారి

2) వెనీస్ పలువురు ధనవంతులైన వ్యాపారుల్లో ఒకడు

3) నిజాయితీపరుడు, దయార్ధ హృదయుడు అయితే ధనవంతుడు కాదు

4) ధనవంతుడు, శక్తివంతుడు

55. బెసానియో ఎప్పుడూ డబ్బు అవసరంలో ఉండేవాడు ఎందుకంటే?

1) నిరుపేద కుటుంబానికి చెందినవాడు

2) విలాసవంతమైన జీవితం గడపడానికి అలవాడు పడ్డాడు

3) దుర్వ్యసనాలకు అలవాటు పడ్డాడు

4) పెద్ద కుటుంబాన్ని అతడే ఆదుకోవాలి

56. ఆంటోనియో అతనికి అప్పు ఇచ్చేవాడు?

1) ఒకసారి 2) రెండుసార్లు 3) కొంత ఆసక్తి 4) ఎన్నోసార్లు

57. పోర్సియాకు బెసానియో అంటే?

1) అమిత ప్రేమ 2) కొంత సానుభూతి

3) కొంత ఆసక్తి 4) ఇవేవీ కావు

58. బెసానియో తనకు మూడువేల దుకాట్స్ ఇవ్వవలసిందిగా ఆంటోనియోను కోరాడెందుకు ?

1) విలాసవంతంగా గడిపేందుకు

2) పోర్సియా ఉన్న ప్రాంతానికి సపరివారంగా వెళ్లేందుకు

3) పోర్సియాతో వివాహానికి

4) పోర్సియాకు బహుమతిగా ఇచ్చేందుకు

59. ఆంటోనియో, బెసానియో?

1) ఆప్తమిత్రులు 2) బంధువులు 3) సహచరులు 4) ఇవేవీ కావు

60. బెసానియో.....?

1) పోర్సియాను గెల్చుకోవాలనుకున్నాడు

2) ఆమె మనసు గెలుచుకోగలనన్న ధీమాతో ఉన్నాడు

3) పోర్సియా ప్రేమ కోసం పరితపించాడు

4) పోర్సియా ఎలా వ్యవహరిస్తుందో ఊహించలేకపోయాడు

సూచన: 61–80 ప్రశ్నల్లోని నాలుగు వాక్యాలను సమన్వయం చేస్తూ తిరిగి రాస్తే అర్థమవుతుంది. ఈ విధంగా తిరిగి ఎలా రాస్తే అర్థవంతమవుతుందో గుర్తించండి.

61. 1) ఈ పర్వతాన్ని ఆక్రోపాలిస్ అంటారు.

2) ఏథెన్స్ నగరంలో చదునైన పై భాగం ఉన్న రాలు పర్వతం

3) ఆ పర్వతం చుట్టూ నగరం వ్యాపించి ఉంటుంది.

4) ఆక్రోపాలిస్ పై భాగాన ఓ అందమైన దేవాలయం నిర్మితమై ఉంది.

1) 4, 1, 2, 3 2) 1, 2, 3, 4 3) 3, 1, 2, 4 4) 2, 1, 3, 4

62. 1) పర్వతాల పైన మేం ప్రయాణించాం.

2) ఆ మర్నాడు మళ్లీ బయల్దేరాం.

3) మేమొక అందమైన, పెద్దదైన ద్వీపాన్ని చేరాం.

4) ఆ సురక్షిత ప్రాంతంలో రాత్రి గడిపాం.

1) 4, 3, 1, 2 2) 4, 2, 1, 3 3) 3, 2, 1, 4 4) 1, 3, 2, 4

63. 1) మగవారికి తీసిపోదు

2) ఆమెకు సరైన విద్య అందించగలిగితే

3) స్త్రీ శక్తి అద్వితీయం

4) ఎటువంటి విజయాలనైన సాధించగలదు

1) 3, 2, 1, 4 2) 4, 1, 2, 3 3) 2, 1, 3, 4 4) 1, 3, 2, 4

64. 1) ఆమె తండ్రి హేమ్లెట్ హఠాత్తుగా, అనుమానాస్పద స్థితిలో మరణించాడు.

2) డెన్మార్క్ రాజు హేమ్లెట్ సాహసి, విజ్ఞానవంతుడైన యువకుడు.

3) అతడు అత్యంత విచారకర సంఘటనను ఎదుర్కొన్నాడు.

4) క్రీడలు ఇతర వ్యాపకాలంటే అతనికి తగని మక్కువ.

1) 2, 3, 1, 4 2) 2, 1, 3, 4 3) 4, 1, 2, 3 4) 2, 4, 3, 1

65. 1) అయితే ఈ స్టేషన్‌లో ఆగగానే ప్రతి ఒక్కరూ దిగిపోవాలి.

2) మనం వాళ్లతో మాట్లాడతాం. ఆహారాన్ని పంచుకుంటాం. ఆనందాన్ని దుఃఖాన్ని పంచుకుంటాం.

3) జీవితం రైలు ప్రయాణం లాంటిది.

4) ప్రయాణ సమయంలో అనేక రకాల వ్యక్తులను కలుస్తాం.

1) 3, 2, 4, 1 2) 3, 4, 2, 1 3) 4, 2, 3, 1 4) 4, 1, 3, 2

66. 1) ఆమె పళ్లవరుసనే లెక్కించి ఉండాల్సింది.

2) మగవారి కంటే స్త్రీలకు తక్కువ పళ్లు ఉంటాయని అరిస్టాటిల్ భావించాడు.

3) ఆ విధంగా ఆయన తన తప్పును నివారించగలిగేవాడు.

4) ఆయన భార్యను పిలిచి కొద్దిసేపు ఆమె నోరు తెరచి ఉండమని అడిగి ఉండాల్సింది.

1) 2, 4, 1, 3 2) 4, 3, 2, 1 3) 3, 2, 4, 1 4) 1, 3, 2, 4

67. 1) అది సహజసిద్ధంగా అలవడే శక్తి, స్ఫూర్తి

2) కవులు తమ సొంత పద్యాలను సరిగ్గా వివరించలేరు.

3) సోక్రటీస్ కవులను ఈ విషయంలో పరిశీలించాడు.

4) కవులు అలవోకగా కవిత్వం రాయగలిగేది వారి ప్రతిభ వల్ల కాదు.

1) 2, 1, 3, 4 2) 4, 1, 2, 3 3) 3, 2, 4, 1 4) 1, 3, 2, 4

68. 1) చివరకు వారిలో ఓ గ్రూప్ అతనిని చంపాలని నిర్ణయించుకుంది.

2) సీజర్ రోజురోజుకి బలపడుతున్నాడు.

3) అతడంటే చాలామందికి అసూయ ఏర్పడింది.

4) ఓ రోజు రాత్రి సీజర్‌ను వారంతా కలిసి పొడిచేశారు.

1) 4, 1, 2, 3 2) 3, 2, 1, 4 3) 2, 1, 4, 3 4) 2, 3, 1, 4

69. 1) అనుభవాలకు ఓ ముగింపు అంటూ లేదు.

2) విజ్ఞానార్జన సముద్రం వంటిది.

3) మనం నిరంతరం చదువుతుండాలి.

4) స్వప్నాలు విలువైనవి. అయితే స్వప్నాలను వాస్తవంగా చూడలేం. పుస్తకాల్లో మాత్రమే ఇవి సాధ్యమనిపిస్తోంది.

1) 2, 3, 1, 4 2) 4, 1, 3, 2 3) 3, 2, 1, 4 4) 2, 3, 1, 4

70. 1) అతను చనిపోనున్నాడని అతనికి తెలుసు.

2) అయితే వారు సోమరులు, పొలం పనిలో అతనికి సహాయం చేయలేదు.

3) ఓ రైతుకు చాలామంది కొడుకులున్నారు.

4) ఆ రైతు వ్యాధి బారిన పడ్డాడు.

1) 1, 3, 4, 2 2) 1, 2, 3, 4 3) 4, 2, 1, 3 4) 3, 2, 4, 1

71. 1) దీనిలో నాలుగు భాగాలుంటాయి.

2) పళ్లలో ఇది మహారాణి వంటిది.

3) ఇది చెట్లకు కాస్తుంది.

4) మామిడి ఓ మంచి పండు.

1) 4, 2, 3, 1 2) 3, 2, 1, 4 3) 1, 2, 3, 4 4) 4, 3, 2, 1

72. 1) ఆకాశం సాధారణంగా నీలంగా ఉంటుంది.

2) రాత్రిపూట కొంత నలుపురంగు సంతరించుకుంటుంది.

3) సూర్యకాంతిలో నక్షత్రాలు అదృశ్యమవుతాయి.

4) చంద్రుని సరసన తారలు ప్రకాశిస్తాయి.

1) 1, 4, 3, 2 2) 4, 2, 3, 1 3) 3, 4, 2, 1 4) 1, 2, 4, 3

73. 1) అతడు గ్లాసును ఓ గుడ్డతో పట్టుకోవాల్సి వచ్చింది.

2) రోడ్డు పక్కన అతడు ఓ టీ దుకాణంలో కూర్చున్నాడు.

3) గ్లాసు బాగా వేడిగా ఉంది.

4) ఆ గ్లాసుతో అతడు టీ తాగుతున్నాడు.

1) 4, 3, 2, 1 2) 2, 4, 3, 1 3) 1, 2, 3, 4 4) 3, 2, 1, 4

74. 1) ఒకప్పుడు ఓ రజక స్త్రీ ఓ గ్రామంలో నివసించేది.

2) వారు మురికి పట్టిన దుస్తులను నది ఒడ్డుకు తీసుకువెళ్లి శుభ్రం చేసి తిరిగి ఇళ్లకు చేర్చేవారు.

3) ఆమె 20 ఏళ్ల కొడుకు ఆమెకు ఎంతో సహాయం చేసేవాడు.

4) ఆమె భర్త మరణానంతరం బట్టలు ఉతికే వృత్తిని ఆమె స్వీకరించింది.

1) 4, 1, 3, 2 2) 1, 4, 3, 2 3) 1, 2, 4, 3 4) 1, 4, 2, 3

75. 1) మానవుడు కనుగొన్నవాటన్నింటిలో భాషలు ముఖ్యమైనవి.
2) మనుషులు ఎంత దూరంలో ఉన్నా రాత ద్వారా ఒకరినొకరు సన్నిహితం కాగలుగుతున్నారు.
3) చేతిరాతను కనుక్కోవడం ఆ తర్వాత ప్రధానమైంది.
4) మేధావుల రాతప్రతులను నిక్షిప్తం చేసుకున్న లైబ్రరీలు విజ్ఞాన గనులు.
1) 1, 2, 4, 3 2) 1, 3, 2, 4 3) 4, 2, 1, 3 4) 2, 1, 3, 4

76. 1) సోపానంలో పై స్థాయి నాకు ఎంతో సుందరంగా కన్పించేది.
2) నేను ఎప్పుడైనా అక్కడకు చేరుకోగలనా?
3) యువకులుగా ఉన్నప్పుడు ప్రతి ఒక్కరూ స్ఫూర్తిదాయకంగా ఉంటారు.
4) నేనేమో సోపానం చివరి మెట్టు వద్ద ఉండేవాడిని.
1) 1, 2, 4, 3 2) 3, 4, 1, 2 3) 4, 3, 2, 1 4) 3, 2, 1, 4

77. 1) అడవిలో విడిది గృహం నుంచి నేను దాన్ని చూశాను.
2) తుఫాను అత్యంత భయంకరంగా ఉంది.
3) వాన ఉధృతంగా ఉండి ముందు ఏదీ కనబడటం లేదు.
4) వాన రానురాను పెరిగి పెనుగాలులు ప్రారంభమయ్యాయి.
1) 4, 2, 1, 3 2) 2, 3, 1, 4 3) 3, 1, 2, 4 4) 1, 2, 3, 4

78. 1) అతడు బయటకు వచ్చి నెమ్మదిగా గుర్రపు బగ్గీ ఎక్కాడు.
2) ఆకాశం, మేఘావృతమై ఉంది. వాతావరణం చల్లగా ప్రశాంతంగా ఉంది.
3) మధ్యాహ్నానికి వాన శాంతించింది.
4) ఆ చిన్న బాలుడు ఇక ఇంటిలో ఉండలేకపోయాడు.
1) 3, 2, 4, 1 2) 2, 4, 1, 3 3) 1, 3, 2, 4 4) 4, 3, 2, 1

79. 1) బస్సు ప్రయాణం ఎల్లప్పుడు సురక్షితం కాదు.
2) రాత్రి వేళల్లో ఎక్కువ ప్రమాదాలు సంభవిస్తుంటాయి.
3) తుఫాను వంటి హెచ్చరికలుంటే ఏ ప్రయాణమూ శ్రేయస్కరం కాదు.
4) బస్సు ప్రయాణంపై నాకు కొన్ని దృఢాభిప్రాయాలున్నాయి.
1) 4, 1, 2, 3 2) 3, 2, 4, 1 3) 4, 3, 2, 1 4) 1, 2, 3, 4

80. 1) జీవితం రానురాను బోర్‌గా తోస్తోంది.

2) భూమికి బతుకు దుర్భరంగా పరిణమించింది. ఎటువంటి తోడు లేనందువల్ల.

3) చివరికి సృష్టికర్తను తనకొక తోడు కావాలని అడగాలనుకుంది.

4) ఆమె అవిశ్రాంతిగా ఫీలయింది. అసహనం చెందింది.

1) 2, 1, 4, 3 2) 1, 3, 2, 4 3) 2, 3, 1, 4 4) 2, 1, 3, 4

సూచన: 81 నుంచి 100 ప్రశ్నలకు సమాధానాలు గుర్తించండి.

81. ఇచ్చిన వరుసలో కనిష్ట విలువ ? $\sqrt{192} - \sqrt{48/4} - \sqrt{75}$

1) $\sqrt{3}$ 2) $2\sqrt{3}$ 3) $\sqrt{5}$ 4) $\sqrt{2}$

82. కింది క్రమంలో వచ్చే సంఖ్య ?

1/3, 1/9, 1/27, ...

1) 1/81 2) 1/729 3) 1/243 4) 1/108

83. స్క్వేర్ విలువ 6 ఉన్న సంఖ్య ?

1) 4 2) 2 3) 1/3 4) 1/2

84. A, B అనే రెండు నదుల మొత్తం పొడవు 650 కి.మీ., B పొడవు A కంటే 250 కి.మీ. తక్కువ అయినా A పొడవు ?

1) 450 2) 300 3) 550 4) 350

85. $\left(\frac{\sqrt{5}}{3}\right)^2 + 2x = 41/9$ అయినా 'X' విలువ ?

1) 2 2) 3 3) 9 4) 5

86. పదకొండు సంఖ్యల సరాసరి 23. ఒక్కో సంఖ్యకు 5 కలిపితే వాటి సరాసరి ?

1) 25 2) 28 3) 22 4) 24

87. $x - 1/2 + x + 5/3 - 1/2 = 13/2$ అయినా $x = ?$

1) 7 2) 4 3) 5 4) 2

88. 1 + 2 + 3 + 4 + 5 +.....+ 49 విలువ ?

1) 98 2) 1225 3) 980 4) 600

89. 4 10 22

9 20 42

19 40 ? ఈ అంకెల్లో మిస్ అయిన సంఖ్య ?

1) 84 2) 82 3) 68 4) 59

90. ఓ వ్యక్తి కొన్న 600 గుడ్లలో 20 చెడిపోయాయి. చెడిపోయిన గుడ్ల శాతం ?

1) 3 2) 10/3 3) 8/3 4) 2

91. ఓ తరగతిలో మొత్తం 30 మంది విద్యార్థుల్లో 20 మంది ఈదగలరు. 14 మంది చెస్ ఆడతారు, నలుగురు రెండూ చేయలేరు. ఈదడం, చెస్ ఆడటం రెండూ చేసే విద్యార్థుల సంఖ్య ?

1) 15 2) 10 3) 5 4) 8

92. $\frac{4\frac{1}{2}}{3\frac{3}{4}-2\frac{5}{8}}+1\frac{1}{3}+1$ విలువ ?

1) 4 2) 5 3) 3 4) 1

93. $\frac{8+\sqrt{5}}{8-\sqrt{5}}$ విలువ ?

1) $\frac{69-16\sqrt{5}}{59}$ 2) $\frac{69-\sqrt{5}}{59}$ 3) $\frac{69-16\sqrt{5}}{59}$ 4) $\frac{69+16\sqrt{5}}{59}$

94. నలుగురు వ్యక్తులు హోటల్‌కు వెళ్లారు. అందులోని ముగ్గురు టిఫిన్‌కు ఒక్కొక్కరు ₹ 4/– ఖర్చు చేశారు. ముగ్గురు చేసిన దాని మొత్తం సగటుకు అదనంగా 3 రూపాయలను 4వ వ్యక్తి ఖర్చు చేశాడు. వాళ్లు ఖర్చు చేసిన మొత్తం రూపాయలు ?

1) 20 2) 30 3) 25 4) 19

95. **200: x = 46:92** అయినా **'x'** విలువ ?

1) 400 2) 100 3) 200 4) 500

96. ఓ క్యాంప్‌లో 1600 మందికి 60 రోజులు పాటు వసతి కల్పించవచ్చు. కాని కేవలం 1200 మంది మాత్రమే క్యాంప్‌కు హాజరయ్యారు. వాళ్లకి ఎన్ని రోజులు వసతి కల్పించవచ్చు?

1) 80 రోజులు 2) 50 రోజులు 3) 40 రోజులు 4) 100 రోజులు

97. A, B, C ఓ పనిని వరుసగా 15, 6, 10 రోజుల్లో పూర్తి చేయగలరు. అంతకు రెట్టింపు పనిని ముగ్గురు కలిసి ఎన్ని రోజుల్లో పూర్తి చేస్తారు?

1) 3 2) 6 3) 12 4) 10

98. ఓ సంఖ్య 75 శాతాన్ని 75కు కలపడం వల్ల ఆ సంఖ్యలో ఎటువంటి మార్పు ఉండదు. ఆ సంఖ్య ?

1) 100 2) 150 3) 300 4) 200

99. ఓ చదరం చుట్టుకొలత 84. దాని వైశాల్యం ?

1) 444 చ.మీటర్లు 2) 441 చ.మీటర్లు 3) 300 చ.మీటర్లు 4) 200 చ.మీటర్లు

100. 100 రూపాయల అసలుకు 6 శాతం వడ్డీ ₹ 12 అయితే కాల వ్యవధి ?

1) 24 నెలలు 2) 18 నెలలు 3) 12 నెలలు 4) 6 నెలలు